
www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 15 మార్చి 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

## ఆదర్శలో అలరించిన
# ఫేర్‌వెల్ డే వేడుకలు
### పాదపూజతో భావోద్వేగానికి గురైన తల్లిదండ్రులు



కాటారం మార్చి 14 నినాదం న్యూస్ : మీ ప్రేమ కోరే చిన్నారులం ...మీ ఒడిన ఆడే చందమామలం... గోరుముద్దలెరుగని బాల కృష్ణులం... బాధ పైకి చెప్పుకోని బాల ఏసులాం... ఆలోచించండి ఓ అమ్మా..నాన్న ఏం చెప్పగలం మీకు ఇంతకన్నా.. అంటూ తల్లిదండ్రుల విలువ, బాధ్యతలను గుర్తు చేస్తూ పిల్లలు ఆడి పాడారు. గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అంటూ చదువు నేర్పించిన గురువుల రుణం తీర్చుకోలేమంటూ.. మాతృదేవోభవ.. పితృదేవోభవ.. అంటు తల్లిదండ్రుల గొప్పతనంను వివరించిన తీరు ఆహూతులను కన్నీరు పెట్టించింది. కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాసంస్థలో బుధవారం రాత్రి నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకలు అలరించాయి. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.. తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేసే విధంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో వారు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎంతో మందిని మిగతా2లో




# రైతులకు నీటి సమస్య లేకుండా చేస్తా..

- వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు
- గౌరవెల్లి ప్రాజెక్టుకు కాలువలు తవ్వించి మండలానికి సాగునీరు అందిస్తా
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి మార్చి 14 (నినాదం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. పి డబ్లు డి రోడ్డు నుండి భీమదేవరపల్లి 5 కోట్ల నిధులతో రోడ్లు వెడల్పు చేయడానికి శంఖు స్థాపన మిషన్ భగీరథ విభాగం (గ్రామీణ నీటి సరఫరా శాఖ నుండి ) భీమదేవరపల్లి మండలం లో పనులకు 35 లక్షల తో అగమెంటేషన్ ఆఫ్ పైప్ వాటర్ సప్లయ్ స్కీమ్ పనులకు శంకుస్థాపన.. మండలంలోని 6 పనులకు ఓపెన్ జిమ్ లకు 30 లక్షల నిధులతో శంఖు స్థాపన. తెలంగాణ విద్యా మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ నుండి 7 చోట్ల వంట గది నిర్మాణాలకు 28 లక్షల నిధులతో శంఖు స్థాపన.. భీమదేవరపల్లి మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ , ఎంపిటిసిలు , మిగతా2లో

## ఉన్నత విద్యతోనే ..
# ఉజ్వల భవిష్యత్

- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ
- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



మిర్యాలగూడ మార్చి 14 (నినాదం న్యూస్): ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవంలో హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి 10 జీపీఏ సాధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు. "మన మిర్యాలగూడ"కు పేరు తీసుకురావాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల విజేతలకు బహుమతులను అందజేశారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మిగతా2లో

## బండి సంజయ్ గెలిస్తే మోదీ కేబినెట్‌లో..
# మంత్రి కావడం తథ్యం

- దుబ్బాకలో పోరాడి గెలిపించిన నాయకుడు బండి సంజయ్
- బీఆర్ఎస్‌ను కూడా ఓడించవచ్చని నిరూపించిన తొలి ఎన్నిక దుబ్బాక
- సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత నిజమో,మోదీ మళ్లీ పీఎం కావడం అంతే నిజం
- బండి సంజయ్ రాష్ట్రమంతా ప్రచారం చేయాలి
- మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఎన్.రఘునందన్ రావు



2లో

# బండి సంజయ్ గెలిస్తే మోదీ కేబినెట్‌లో మంత్రి కావడం తథ్యం

**కరీంనగర్, మార్చి 14(నినాదం న్యూస్):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే నరేంద్రమోదీ కేబినెట్ లో మంత్రి కావడం ఖాయమని ఆ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి ఎన్.రఘునందన్ రావు అన్నారు. రాష్ట్రంలో ఎదురే లేదని విర్రవీగుతున్న బీఆర్ఎస్ ను కూడా ఓడించవచ్చని నిరూపించి వచ్చిన తొలి ఎన్నిక దుబ్బాక అని పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో తాను అభ్యర్థిగా నిలబడితే పోరాడి గెలిపించిన నాయకుడు బండి సంజయ్ అని పేర్కొన్నారు. సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత నిజమో. కేంద్రంలో మళ్లీ నరేంద్రమోదీ ప్రధాని కావడం అంతే నిజమని అన్నారు. రఘునందన్ రావును మెదక్ బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండలంలో ప్రజాహిత యాత్ర చేస్తున్న బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోయినిపల్లి



మండల కేంద్రంలో భారీ ఎత్తున ప్రజలు తరలిరావడంతో బండి సంజయ్ తో కలిసి రఘునందన్ రావు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ దేశానికి దిక్సూచి మోదీ అని కొనియాడారు. కరోనా సమయంలో ఉచితంగా వ్యాక్సిన్ అందించి దేశ ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు.

## రైతులకు నీటి సమస్య లేకుండా చేస్తా..

(మొదటిపేజీ తరువాయి..)

జడ్పీటీసీలు ఇతర శాఖల ఉన్నతాధికారులు. భీమదేవరపల్లి మండలంలో తాగు నీటికి సంబంధించిన సమస్యలు , పాఠశాలలో కిచెన్ షేడ్స్ , టాయిలెట్స్ నిర్మాణాలకు శంఖుస్థాపన చేసుకున్నాం. రాబోయే ఎండ కాలంలో తాగు నీటి సమస్య ఉందద్దని ముందస్తు చర్యలు చేపట్టాం. గత సెప్టెంబర్ లో వర్షాలు కురవలేదు . భీమదేవరపల్లి లో ఎక్కడ ఏ పనులు ఉన్న పూర్తి చేయాలని హన్మకొండలో ఉన్న హుస్నాబాద్ రెండు మండలాలు ఎమ్మెల్యేగా పూర్తి చేయాలి . శంఖు స్థాపన చేసుకున్న పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే విద్యా సంవత్సరం లోపు పాఠశాలలో అన్ని సమస్యలు ఉన్న పూర్తి చేయాలని ఆదేశించారు . మీకు ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురండి.. నేను ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. ఇప్పటి వరకూ 25 కోట్ల మంది ప్రయాణం చేశారు . మీ ఎమ్మెల్యే ఎవరు అని చెబితే మీకు గౌరవం దక్కేలా చేస్తా అని చెప్పా .చేస్తున్న.. తెలంగాణ కోసం ఆనాడు సీమాంధ్ర ఎంపీలతో కొట్లడా.. ఈనాడు రాష్ట్రంలో ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తున్నం . 500 కే గ్యాస్ అందిస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.మొన్ననే ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించుకున్నం.. కొత్తగా రేషన్ కార్డ్స్ అందిస్తున్నాం.. మీ అందరి ఆశీర్వచనంతో ఎమ్మెల్యే అయ్యా. హుస్నాబాద్ నియోజకవర్గం అయిన తరువాత మొదటి సారి మీకు మంత్రి అయ్యాను. హుస్నాబాద్ నుండి ఎవరు వచ్చిన ముందు వాళ్ళు కలిసిన తరువాతనే వేరే వాళ్ళని కలుస్తున్న వారి సమస్యలు పరిష్కరించడమే నా ప్రధాన ధ్యేయం. 2013 లో ఉన్న ఆర్టీసి వాళ్ళకి 280 కోట్ల బాండ్స్ ఇచ్చాం.. ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ఇచ్చాం.. కొత్త బస్సులు తీసుకొస్తున్నం.. కొత్తగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. ఒక సోదరుడిగా మీకు ఏ సమస్య ఉన్న అందులో భాగస్వామిని అవుతా. రైతులకు నీళ్ల ఇబ్బందులు ఉన్నాయి.వాటి సమస్య పరిష్కరిస్తా ఈ మండలంలో గౌరవెల్లి నుండి నీళ్ళు రావాలి గౌరవెల్లీ కి కాలువలు లేవు. గౌరవెల్లి కాలువలు ఇటు కూడా తీసుకొస్తాం. ప్రభుత్వం గౌరవెళ్ళి ప్రాజెక్ట్ కి ప్రాధాన్యత కల్పించింది. భీమదేవరపల్లి మండలానికి గౌరవెళ్ళీ నీళ్ళు ఇవ్వటమే నా లక్ష్యం.

## ఆదర్శలో అలరించిన ఫేర్‌వెల్ డే వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)





దేశ, విదేశాల్లో ఉన్నత స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నమన్నారు. గత 34 సంవత్సరాలుగా సేవా దృక్పథంతో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, యోగా గురూజీలు గౌరోజు సదానందం, శ్రీనివాస్, వేద పండితులు కృష్ణమోహన్ శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం...

- కాంగ్రెస్ ప్రభుత్వానికి యాదవుల తరుపున కృతజ్ఞతలు
- కార్పొరేషన్ ఏర్పాటుతో యాదవుల సమస్యలు పరిష్కారం..
- ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ధర్మారం మండల చైర్మన్ జంగ మహేందర్ యాదవ్...



**ధర్మారం మార్చి 14 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవ,కురుమ సమస్యలు పరిష్కారం కోసం యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం అని జంగ మహేందర్ యాదవ్ అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా యాదవ కార్పొరేషన్ ఏర్పాటు కోసం యాదవులు ఆధ్వర్య%శీ% లో ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని,గత పాలకులు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్ర భుత్వం ముందుకు వచ్చి కార్పొరేషన్ ఏర్పాటు కు ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తు సమస్యల పరిష్కారం పని చేస్తుందని అన్నారు.బి ఆర్ ఎస్ పాలనలో యాదవులకు ఏలాంటి న్యాయం జరుగ లేదన్నారు. యాదవ కార్పోరేషన్ కోసం ఇటీవల యాదవ సంఘం నాయకులు ఐనా మేమంతా కలిసి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని కలిసిన వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు దిశగా కృషి చేసి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ చైర్మన్ గా ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి ,ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నమని తెలిపారు మరియు కార్పొరేషన్. ఏర్పాటు కు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క గారికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికీ యాదవ కులస్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. యాదవ కులస్థులకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత గా ప్రాధాన్యత కల్పించాలని నాయకులు జంగ మహేందర్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ్ యూత్ జిల్లా నాయకులు సంగా రంజిత్ యాదవ్ గొర్రెల కాపరుల సంఘం మండల ఉపాధ్యక్షులు మంద మల్లయ్య జెల్ల సంపత్ యాదవ్ మెండే మహేందర్ యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సందినేని పవన్ యాదవ్ ఆవుల రాజేశం యాదవ్ ఆవుల మహేశ్ యాదవ్ మంద సంపత్ వేల్పుల తిరుపతి పాలగాని రాజు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్



(మొదటిపేజీ తరువాయి..)

ప్రధానోపాధ్యాయులు ధర్మ నాయక్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, కౌన్సిలర్ రవి నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్ ,తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ నాయక్, జూనియర్ కాలేజి ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకటరమణ, రాష్ట్ర నాయకులు తిరుపతి, సైదులు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు .పరశురాములు,నర్సిరెడ్డి, గోపికృష్ణ, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, ధనలక్ష్మి,అనిత జ్యోతి, సంతోష్,అశ్విని, ప్రవీణ్, సభిహ సుల్తానా,లత, శారద బాయి, జనార్దన్ రెడ్డి, విజయ, రేణుక,సీమా, సుప్రజా, నస్రీన్, పేరయ్య, హాస్టల్ వార్డెన్, వెంకటేశ్వర్లు, పార్వతి, సతీష్, లక్ష్మణ్, సతీష్ రెడ్డి తదితరులున్నారు.

## గృహ సముదాయాల మధ్య షెడ్లు వద్దు

**అల్వాల్, మార్చి 14 (నినాదం న్యూస్):** చంద్రపురం కాలనీలో కాలనీవాసులకు విరుద్ధంగా గృహవాసాల మధ్య నిర్మిస్తున్న వాణిజ్యపరమైన కార్ మెకానిక్ షెడ్ కు అనుమతి ఇవ్వద్దని, దానిని పూర్తిగా తొలగించాలని చంద్రపురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి కాలనీ సంక్షేమ సంఘం కు విరుద్ధంగా నిర్మిస్తున్న వాణిజ్యపరమైన షెడ్డు తొలగించాలని వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శశికాంత్, దేవేందర్ రావు, హనుమంతరావు, జగన్మోహన్, ఆదిత్య, ప్రవీణ్, శ్రీనివాస్, కాలిఫ్, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 14(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ఎంతో శుభసూచికమని ముదిరాజు నాయకుల ఆధ్వర్యంలో గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపల బడుగు బలహీన వర్గాల కులాల కు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల కులాల ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అనేందుకు కార్పొరేషన్ల ఏర్పాటు సాక్ష్యం అని వారు కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మత్స్యకార పారిశ్రామిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ మత్స్యకారుల యువతకు విద్య, ఉపాధి అవకాశాలకు మరింత కృషి చేయాలని వారు కోరారు. మత్స్యకార కార్పొరేషన్ కు నిధులు కేటాయించి మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా మత్స్యకారులను బీసీఏలోకి మార్చేందుకు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీ ఏ లో చేర్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి కృష్ణ జింకల కృష్ణయ్య యాదయ్య బొలెమోని నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి
- పవన్‌కళ్యాణ్ మనోగతం పుస్తకంతో జనసేన పార్టీ నాయకులు..



**చౌటుప్పల్ మార్చి 14(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జన సైనికులు ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ మనోగతం పుస్తకాలను జన సైనికులందరికి అందజేయడం జరిగింది.మండల అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేస్తున్న యుద్ధం ఆయన కోసం కాదు రానున్న తరాల భవిష్యత్తు కోసం మార్పు అనేది ఒక్కరోజులో రాదు సాధించాలంటే ఓర్పు, సహనం అవసరం. దానికి దశాబ్దాల సమయం పట్టవచ్చు. ఇప్పుడున్న యువతను శక్తివంతంగా తయారు చేయడమే జనసేన పార్టీ మిషన్. మేము చేస్తున్నది అదే రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేనం టిడిపిం భాజపా కూటమి అధికారంలోకి రావటం ఖాయం.ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూటమి గెలుపు కొరకై చౌటుప్పల్ నుంచి 25 మంది జనసైనికులతో కూడిన ఓ బృందం నెల రోజులపాటు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననుంది. అని తెలిపారు. ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి,ప్రశాంత్, కల్లెట్ల రాజు,మర్ల శ్రీశైలం,రాజీవ్, జశ్వంత్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి,బంగారు అంజి, కృష్ణారెడ్డి,శివ రెడ్డి,సుల్తాన్ రాజు, తదితరులు పాలొగొన్నారు.

## 17 వరకు ధరణి దరఖాస్తుల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన

**నల్గొండ బ్యూరో, మార్చి 14(నినాదం న్యూస్):** పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని ప్రభుత్వం ఈనెల 17 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను మండలాల వారిగా షెడ్యూల్ రూపొందించి రెవెన్యూ అధికారులకు ఇవ్వటం జరిగిందని, ధరణి వెబ్ సైట్ ఇదివరకే పెండింగ్ లో ఉన్న అన్ని దరఖాస్తుల పై విచారణ నిర్వహించి పరిష్కారం చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.ధరణి దరఖాస్తులపై విచారణ జరుగుతున్న సందర్భంగా ధరణి వెబ్సైట్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తుదారులందరూ సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని ఆమెతెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా ధరణి దరఖాస్తులపై పరిష్కారానికై రూపొందించిన షెడ్యూల్ ను విడుదల చేశారు.



## నాగారం గ్రామంలో దొంగల బీభత్సం..

**పరకాల, మార్చి 14 (నినాదం న్యూస్) :** పరకాల మండలం నాగారం గ్రామంలో గురువారం ఉదయం 8 గంటలకు దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామంలోని కంకణాల శ్రీనివాస్ రెడ్డి ఇంటిలో దొంగ చొరబడి బీరువా పగలగొట్టి తులం నర బంగారం పదివేల నగదు చోరీ చేయడం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం. నాగారం గ్రామంలో గత నెల రజుల నుండి ఒక ఘరానా దొంగ బీభత్సాన్ని సృష్టించడం జరుగుతున్నదని గురువారం ఇంటిలో తలుపులు తీసి ఉండి స్నానానికి వెళ్లి వచ్చి చూసేసరికి చోరీ జరిగిందని బీరువాలోని బట్టలు చిందరవందరగా వేయడం జరిగిందని బీరువా చర్చి చూసేసరికి తులం నర బంగారం పదివేల నగదు చోరీకి గురికావడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు.





## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

**చింతపల్లి ,మార్చి 14 (నినాదం న్యూస్):** మండలంలోని కురుమేడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు గురువారం పరీక్షకు సంబంధించిన మెటీరియల్ను పంపిణీ చేశారు. 1996-97 పదవ తరగతి బ్యాచి విద్యార్థులు పాఠశాలలోని 123 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన ప్యాడ్లు, పెన్సిల్లు, ,పెన్నులు, కంపాసులు స్కేలు ,తదితర వస్తువులను పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వీటి నగర్ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ అడపాల వాణి, కురుమేడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి లను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పదో తరగతి విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తస్లీమ్ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, 1996-97 బ్యాచ్ కు చెందిన కుంభం వెంకటయ్య, గునిగంటి శ్రీను,జక్కుల జంగయ్య, రూప్ సింగ్, కొండోజు శ్రీనివాసాచారి, లింగం, ఢిల్లీ ఈశ్వరాచారి, శ్రీధర్, కొప్పుల జంగయ్య, బిక్షపతి, ఆర్.శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, కొండల్ రెడ్డి, పర్వత్ రెడ్డి, మెంట శేఖర్, భవాని, రేఖ, విజయలక్ష్మి, సువర్ణ, వనజ తదితరులు పాల్గొన్నారు.

## బాల ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ భానోత్ శరత్..



**కోదాడ, మార్చి 14 (నినాదం న్యూస్):** కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలోని బాల ఉగ్ర నరసింహ స్వామిని గురువారం సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ భానోత్ శరత్ దర్శించుకున్నారు.. . దేవాలయ ఆలయ గౌరవ అధ్యక్షులు భాష బోయిన భాస్కర్ దగ్గరుండి వారికి ఉగ్ర నరసింహ స్వామి దర్శనం చేయించి అర్చకులతో, ప్రత్యేక పూజలు నిర్వహించారు... దేవాలయ అభివృద్ధిలో భాగంగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయనిఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెండం తారక గౌడ్, తెలంగాణ విద్యా సమితి అధ్యక్షులు దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దల సమక్షంలో ప్రేమ పెళ్లి



**నూతనకల్ మార్చి 14 నినాదం న్యూస్ :** మండల కేంద్రంలోని కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో పెద్దిరెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన గురువారం ఓ ప్రేమ జంటకు పెద్దల సమక్షంలో పెళ్లి జరిగింది. వివరాల్లోకి వెళ్తే బండమీద చందుపట్ల గ్రామానికి చెందిన కోడి శ్రావ్యా ,రెడ్డిగుడేం చెందిన బరిపాటి అరుణ్ కుమార్ సంవత్సరం క్రితం పరిచయం ఏర్పడింది ఇది ప్రేమగా మారింది ఇది ఇలా ఉండంగా ఇరువురి కుటుంబ సభ్యులు వ్యతిరేకించడంతో అరుణ్ ,శ్రావ్య ఆదర్శ వివాహం చేసుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఐఎఫ్టియు దేశోజుమధు,పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం శ్యామ్, మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,గడ్డం శ్రీను, సుదర్శన్ రెడ్డి ,సైదులు ,భరత్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు ఫ్రూట్స్ పంపిణీ..

**పరకాల మార్చి 14 (నినాదం న్యూస్) :** నడికూడ మండలం సర్వాపురం గ్రామానికి చెందిన భోగి శ్రీలత శ్రీనివాస్ వార్షికోత్సవం సందర్భంగా నడికూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు మరియు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడి కూడా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మలహాల రావు హాజరై విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు విద్యార్థిని విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**మల్యాల,మార్చి 14(నినాదం న్యూస్):** మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన అన్నందాసుల నర్సయ్య (60) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గురువారం పోలీసులు తెలిపారు. ఈ నెల 4 న పెగడపల్లి మండలంకు చెందిన భోగి మహేష్ అనే యువకుడు ప్రేమ, పెళ్లి పేరుతో ఓ యువతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడగా, వాళ్ళ ఎదురు దాడిలో హత్య కాబడ్డ విషయం తెల్సిందే... అయితే యువకుడి దాడిలో తీవ్రంగా గాయపడిన యువతి తాత నర్సయ్య పరిస్థితి విషమించడంతో కరీంనగర్ నుంచి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాగా, యువకుడి హత్య ఘటనలో వృద్ధుడిపై కేసు నమోదైంది.

## లెవా ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్, పెన్నులు పంపిణీ




**ఖానాపూర్/కడెం, మార్చ్ 14 (నినాదం న్యూస్):** కడం మండలం లింగాపూర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభా సమావేశం రోజున లింగాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (లెవ ) ఆధ్వర్యంలో 77 మంది ఎస్ ఎస్ సి విద్యార్థులకు పదివేలు విలువ గల పరీక్ష ప్యాడ్లు, పెన్నులు,పెన్సిల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు దానవేణి మల్లేష్, అధ్యక్షులు బొమ్మిడి మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి గంగారాం,కుర్ర శేఖర్, బొమ్మిడి రాజేందర్, వేములవాడ రమేష్, భట్టి కృష్ణ, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల బాలవ్వ, ఎచ్ ఎం వెంకట రమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రూట్స్ డెంటల్, ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా, మార్చి 14(నినాదం న్యూస్)** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మెయిన్ రోడ్డులో రూట్స్ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్‌ను గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దంత సంరక్షణ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి వ్యక్తికి అందమైన పళ్ళు, పళ్లవరస ఎంతో ముఖ్యం అని, కొందరు సరైన శ్రద్ధ తీసుకోకపోవడం మూలం పండ్లు పాడైపోవడం, పుచ్చిపోవడం జరుగుతుందనీ, సరైన సమయంలో చికిత్స చేయించుకోవాలని, ముఖ్యంగా యువత పాన్, తంబాకు, గుట్కాలు తిని పళ్లను పాడుచేసుకుంటుంటారన్నారు. అలాంటి వారికి డెంటల్ ఆసుపత్రులు ఎంతో దోహదపడతాయని, పుట్టుకతో వచ్చే ఇబ్బందులు కూడా సరిచేసుకోవాలంటే డెంటల్ ఆసుపత్రులు చాలా అవసరమని, వివిధ అనారోగ్య సమస్యల వల్ల ఎదురయ్యే దంత సమస్యలకు డెంటల్ ఆసుపత్రులు అవసరం అని స్థానికంగా ఉన్న ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రి ఏర్పాటు చేసిన డాక్టర్లు అబెద్ అలీ ఎమ్మెల్యే, కార్పొరేటర్ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అబెద్ అలీ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, డెంటల్ ఇన్‌ప్లాంట్, ఎక్స్‌ట్రాక్షన్, సర్జికల్ ఎక్స్‌ట్రాక్షన్, ఫ్లామ్ సర్వీసెస్, బ్లీచింగ్, కాస్మెటిక్ డెంటిస్ట్రీ, బ్రేసిస్, అలిగ్నెర్, రీస్టోరేషన్, డెంటల్ ఫిల్లింగ్, టూత్ జెవెల్ సదుపాయాలు, చికిత్సలు చేయబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, చిన్న, గుమ్మడి జంపాల్ రెడ్డి, బోయిని శంకర్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నగర పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు మా పాలకవర్గం మరింత కృషి

- **నూతనంగా ఒక్కొక్క వాహనానికి 8.50 లక్షల 6 స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేశాం**
- **నగరపాలక సంస్థ ఆవరణలో నూతన స్వచ్ఛ ఆటోలను ప్రారంభించిన మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, మార్చి 14(నినాదం న్యూస్ )** నగరంలో పారిశుధ్యాన్ని మరింత మెరుగు పరిచేందుకు మా పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీస్కుంటుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో గురువారం రోజు నూతనంగా కొనుగోలు చేసిన 6 స్వచ్ఛ ఆటోలను పాలకవర్గ సభ్యులతో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఒక్కొక్క వాహనానికి 8.50 లక్షల రూపాయల చెల్లించి 6 స్వచ్ఛ ఆటోలతో నగర పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. ఇప్పటికే 310 యంత్రాలు మరియు వాహనాలతో నగరపాలక సంస్థ పారిశుధ్య నిర్వాహణ చేయడం జరుగుతుంది. నగరంలో పారిశుధ్యం మెరుగ్గా ఉండటంతోనే నగరపాలక సంస్థ కు స్వచ్ఛతా ర్యాంకులు, సాయి మిత్ర సురక్షా చాలెంజ్ 4 కోట్ల నగదు బహుమతి లభించింది. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... నగర పారిశుధ్యంను మరింత మెరుగు పరిచేందుకు... కార్మీకుల పై పని భారం తగ్గించేందుకు నూతన పారిశుధ్య వాహనాలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పెరిగిన జనాభా, నగరీకరణకు అనుగుణంగా పారిశుధ్య నిర్వాహణ చేయడమే లక్ష్యంగా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. నగరంలో 310 వాహనాలతో నగరపాలక సంస్థ నగర పారిశుధ్య పనులు నిర్వహిస్తుందని తెలిపారు. నగరంలో చెత్త లిఫ్ట్ చేసేందుకు 37 ట్రాక్టర్లను వాడటం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా 2 డంపర్ ప్లేసర్స్, 1 జేసీబీ, 1 డోజర్ లను కూడ వివిధ రూపాల్లో పారిశుధ్య నిర్వాహణ కు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించేందుకు 53 స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తున్నామని 3 కాంపాక్టర్ వాహనాలు, 99 కాంపాక్టర్ బిన్స్ వాడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కంటే మాధవి మహేష్, బుచ్చిరెడ్డి, బండారి వేణు, గంట కళ్యాణీ శ్రీనివాస్, నేతి కుంట యాదయ్య, సరిల్ల ప్రసాద్, దిండిగాల మహేష్, వాల రమణ రావు, తోట రాములు, గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, బండ సుమ రమణ రెడ్డి, ఐలేందర్ యాదవ్, షకీరా అంజూమ్ బర్కత్ అలీ, నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యం

- **బూర నర్సయ్య గౌడ్**



**చౌటుప్పల్ మార్చి 14(నినాదం న్యూస్ ):** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కోరారు.మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుండి బిజెపిని గెలిపించాలని రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిపించాలని దేశంలో రాబోయేది మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వమే అని భువనగిరి పార్లమెంటు నుండి ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ధనుంజయ దాసరి మల్లేశం దోనూరు వీరారెడ్డి దూడల భిక్షం రమణగోని శంకర్, దాసోజు భిక్షమాచారి పోలోజు శ్రీధర్ బాబు, రిక్కల సుధాకర్ రెడ్డి,ఉడుగు వెంకటేష్ గౌడ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, కట్ట కృష్ణ మునగాల తిరుపతి రెడ్డి,మునుగాల రాజశేఖర్ రెడ్డి, కాసుల వెంకటేశం, వనం ధనుంజయ్య, సందగళ్ళ కిరణ్, గోశిక పురుషోత్తం వంగాల రాము, కానుగు శేఖర్, సతీష్,మల్లేష్ భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని

లింగోజిగూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుండి బిజెపిని గెలిపించాలని రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిపించాలని దేశంలో రాబోయేది మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వమే అని భువనగిరి పార్లమెంటు నుండి ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ధనుంజయ దాసరి మల్లేశం దోనూరు వీరారెడ్డి దూడల భిక్షం రమణగోని శంకర్, దాసోజు భిక్షమాచారి పోలోజు శ్రీధర్ బాబు, రిక్కల సుధాకర్ రెడ్డి,ఉడుగు వెంకటేష్ గౌడ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, కట్ట కృష్ణ మునగాల తిరుపతి రెడ్డి,మునుగాల రాజశేఖర్ రెడ్డి, కాసుల వెంకటేశం, వనం ధనుంజయ్య, సందగళ్ళ కిరణ్, గోశిక పురుషోత్తం వంగాల రాము, కానుగు శేఖర్, సతీష్,మల్లేష్ పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో బీజేపీ నాయకుల పాలాభిషేకం

## పలు అభివృద్ధి పనులకూ నిధులు కేటాయించిన ఎంపీ బండి సంజయ్.

**భీమదేవరపల్లి మార్చి 14 (నినాదం న్యూస్)** హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలంలోభారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్రమోడీ కి బండి సంజాయ్ కి పాల అభిషేకం చెయ్యడం జరిగింది భీమదేవరపల్లి మండలం అభివృద్ధి కోసం ఎంపీ నిధులను 23 లక్షలు స్వంత నిధుల నుండి కేటాయించడం జరిగింది. గట్లనర్సింగాపూర్ గోసంగి కాలనీ కి 5 లక్షల రూపాయలు. భీమాదేవరపల్లి గ్రామం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ కి 3 లక్షల రూపాయలు. ఓపెన్ జిమ్ కు 3లక్షలు. గౌడ కమ్యూనిటీ కి 3 లక్షలు. బొల్లంపల్లి



గ్రామంలో 3లక్షలు ఓపెన్ జిమ్. మల్లారం గ్రామానికి ఓపెన్ జిమ్ 3 లక్షలు ముల్కనూర్ కమ్యూనిటీ హాల్ కు 3 లక్షలు కేటాయిస్తూ. ప్రొసీడింగ్ కాపీ లు సంబంధిత వారికి ఇవ్వడం జరిగింది. అదేవిదంగా ఈ జి ఎస్ నుండి16 గ్రామాలకు 1.75.00.000 ఒక కోటి డెబ్బై అయిదు లక్షలు కేటాయించి భీమదేవరపల్లి మండలం అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింది. ఎల్కతుర్తి నుండి మెదక్ వరకు 600 కొట్లా రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు. తెలంగాణ రాష్టంలో పెద. బడుగు. బలహీన వర్గాల కోసం ఎస్ సి, ఎస్ టి. మైనారిటీలకోసం నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం ప్రజలకోసం కొట్లాడుతున్న బండి సంజాయ్ ని రాబోయే రోజులల్లో మనం కాపాడుకోవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు. దొంగల కొమురయ్య.జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్. ఊసకోయిల కిషన్.శ్రీరామోజు శ్రీనివాస్.దొంగల వేణు.శనిగరపు ఐలయ్య.బైరి సదానందం.దాట్ల మధుకర్.పెద్ది శివ.బండారి కర్ణాకర్.రాజగోపాల్. సాయి యాదవ్.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కారల్ మార్క్స్ 141 వర్ధంతి



**పాలేరు మార్చి 14(నినాదం న్యూస్ ) :** శ్రమకు దోపిడీ ద్వారా పెట్టుబడి ఎలా లాభపడుతుందో వివరించిన కారల్ మార్క్ వర్ధంతి ని కూసుమంచి మండలంలో న్యూడెమోక్రసీ కార్యాలయంలో 141 వర్దంతి సభను ఘనంగా నిర్వహించారు. ఐఎఫ్‌టియు, కార్మిక రాష్ట్ర నాయకుడు ఐ వెంకన్న మాట్లాడుతూ, ప్రపంచంలో ఉద్భవించిన గొప్ప ఆలోచనను ప్రజల్లో కి తీసుకువెళ్ళిన కార్ల్ మార్క్స్ ని, అయన రచనలు ఆయన కాలానికే పరిమితమైనవి కాకుండా, ఇప్పటికీ అవి గొప్ప ఆసక్తిని, చర్చను లేవనెత్తేనివిగా ఉన్నాయన్నారు. 2008 లో బ్యాంక్లు, స్టాక్మార్కెట్లు ప్రపంచ వ్యాపితంగా కుప్పకూలిపోయి, ప్రపంచ ఆర్థిక సంక్షోభం తలెత్తినదిగా రుజువైందని, మార్బిస్టు సిద్ధాంత వ్యతిరేకులు కూడా పెట్టుబడి గ్రంధాన్ని చదివి సంక్షోభ కారణాలను నాడు అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పెట్టుబడిదారి విధానం నిరంతరం అస్థిరతను ఎదుర్కుంటుందని మార్క్స్ చేసిన సూత్రీకరణ రుజువు చేయబడిందిగా ఉన్నదన్నారు. మార్చిజానికి కాలం చెల్లిందని, వర్గ పోరాటాల శకం ముగిసిందనే వారికి ప్రపంచంలో సంభవిస్తున్న అనేక పరిణామాలు చేదు నిజాలు తెలియజేస్తున్నాయని అన్నారు. ప్రపంచంలో అణిచివేయబడుతున్న వర్గాలకు మార్క్సిజం ఒక విజ్ఞాన శాస్త్రం అని తెలిపారు. ఆర్ధికంగా సామాజి కంగా అణిచివేతకు దోపిడికీ గురిచేయబడుతున్న సమూహాల కార్యచరణకు మార్గదర్శి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారీ వ్యవస్థాయాలా దోసుకుంటుందని కార్మిక శ్రమ ని అదనపు విలువలగా శ్రమ దోపిడీ పెట్టుబడిదారులు ఎట్ల కొల్లగొడుతున్నారు. పెట్టుబడి ఆర్థిక శాస్త్రంలో కార్మిక వర్గానికి కండ్లకు కట్టినట్టుగా ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహామేధావి కార్ల్ మార్క్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలే డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు బుర్ర సైదులు, వీర నాగులు, ఇఫ్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కే సుభాన్, భవన కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శి గుగులోత్ పటేల్, గౌని నాగేశ్వరరావు, జాన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు



**అల్వాల్, మార్చి ( నినాదం న్యూస్):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజాంబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం పురస్కరించుకొని వారి నివాసంలో కవితను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వారితోపాటు కార్పోరేటర్లు హిమ. సింధు. కుమార్. తదితరులు

# ఐజెయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం



**మల్లాపూర్, మార్చ్ 14 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల టియుడబ్ల్యూజె- ఐజెయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సబావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి నిమిషకవి రాజేష్ లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, కాంగ్రెస్ నాయకులు ఇప్పపెల్లి గణేష్, మొగిలి రాజేందర్, గోపిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎండిపోతున్న పంటలను కాపాడాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



**నూతనకల్ మార్చ్ 14 (నినాదం న్యూస్):** వరి పొట్ట దశలో నీరు లేకపోవడం వలన పంట పూర్తిగా నష్టపోయిందని బీటలు వారిన భూములను చూసి రైతులు కంటతడి పెడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు . గురువారం నూతనకల్ మండల కేంద్రంలోని బిక్కుమల్ల గ్రామం ఎండిపోయిన పంట పొలాలను తుంగతుర్తి నియోజకవర్గపార్టీ నాయకత్వం తో కలిసి పరిశీలించినారు 23 మండలాలలో ప్రతి మండలం బావులు, బోర్లు, చెరువులోని నీరు తగ్గిపోయి పొట్ట దశలో వందలాది ఎకరాలుభూములు ఎండిపోయి " రైతులు తీవ్రంగా నష్టపోయా అన్నారు రైతులను ప్రభుత్వం వెంటనే మండలాల వారీగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరానికి ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ యాదగిరి 'రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మోరగుండ్ల లక్ష్మయ్య, నూతనకల్, తుంగతుర్తి, తిరుమలగిరి మండల కార్యదర్శులు తొట్ల ప్రభాకర్ , పున్నయ్య , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు వద్దు



**అల్వాల్ల్, మార్చి 14 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని ఈసేవ కేంద్రం వద్ద గల జేఏసీ వేదికపై గురువారం ఆశ్రిత, కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రచారంలో బాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్క్ ఐనా రమేష్, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ప్రభాకర్, తదతరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభం



**అల్వాల్, మార్చి (నినాదం న్యూస్)** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని డివిజన్ వెంకటాపురం బండమీది బస్తి సుభాష్ నగర్ మెయిన్ రోడ్ సీసీ రోడ్డు ప్రారంభించారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు యొక్క ఆదేశాల మేరకు ఈ రోడ్డు ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు. ఈ రోడ్డుకు గానురూపాయలు 15 లక్షలు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుమంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుఏ బ్లాక్ అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి. మేడ్చల్ మల్కాజ్గిరి జనరల్ సెక్రెటరీ జి కృష్ణ గౌడ్. 135 డివిజన్ ఇంచార్జ్ టీవీ భాస్కర్. మాజీ కౌన్సిలర్ శ్యాంసుందర్. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శివకుమార్. రఘునాథ్. శివ. కేబుల్ శేఖర్. వెంకట్ రావు. సాయికుమార్. దశరథ్ యాదవ్. పాల్గొన్నారు

## ఆదాయ వ్యయాలు

# రైతులకు తెలుపరా!



**మల్లాపూర్, మార్చ్ 14 (నినాదం న్యూస్):** నూతన సొసైటి, ఎరువుల గోదాన్ని గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలో సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంబించారు. ఈ క్రమంలో సొసైటీ ధాన్యం కొనుగోలు పై వచ్చిన కమీషన్ నిధులు దుర్వినియోగం జరిగిందని మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ మొరపు గంగరాజం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు కి పిర్యాదు చేశాడు. కమీషన్ నిధుల వ్యయము రైతులకు వివరించడం లేదని, నూతన నిర్మాణ దశలో ఉన్న వ్యవసాయ గోదం, కార్యాలయ నిర్మాణమునకు అదనముగా 50 లక్షలు లోను తిసుకున్నరని. ఆదాయ వ్యయాలు రైతులకు వివరించేలా తగిన చర్యలు చేపట్టగలరని అధికారులను కోరారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చారిత్రాత్మకం: ఉప్పుల జానకి రెడ్డి



**మునగాల,మార్చి 14(నినాదం న్యూస్):** తెలంగాణలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రెడ్డి జన సంఘం మునగాల అధ్యక్షులు ఉప్పుల జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఒక పత్రికా ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుధవారం క్యాబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ యావత్ తెలంగాణ రెడ్డి కుటుంబాలకు సంతోషకరమైన విషయమన్నారు. గత ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేషన్ ఏర్పాటను విస్మరించిందని, రెడ్లకు తీరని అన్యాయం, మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వందరోజులలోపే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. పేద రెడ్లు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని , రెడ్డి కార్పొరేషన్ తో పేద రెడ్లకి ప్రభుత్వ భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని కార్పొరేషన్ ఏర్పాటుకి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి, ప్రభుత్వ పెద్దలకి, సహకరించిన ఎమ్మెల్యేలకి నాటి నుండి కార్పొరేషన్ సాధనలో పోరాడిన అన్ని రెడ్డి సంఘాలకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకు పాముల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మునగాల,మార్చి 14 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని ఆకుపాముల ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోళ్ల. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉపాధ్యాయులుగా, అధికారులుగా, పరిపాలకులుగా వివిధ హెూదాల్లో ఎలాగైతే వ్యవహరించారో అదేవిధంగా నిజజీవితంలో కూడా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు, అధికారులకు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే రాజేశ్వరి,రంజిత,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో కార్యక్రమం



**చౌటుప్పల్ మార్చి 14( నినాదం న్యూస్ )**జిల్లా మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం రామన్నపేట ఎసిడిపిఓ ఆధ్వర్యంలో భేటీ జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి మహిళా సాధికారత కేంద్రంఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు పిల్లలకు చీరలు ఫ్రాకులతో సన్మానించారు. కార్యక్రమం రామన్నపేట ప్రాజెక్టు చౌటుప్పల్ సెక్టార్ అంగన్వాడి 4,6,7,8,10 సెంటర్లో జరిగింది. పోషన్ పక్వాడలో భాగంగా గర్భిణులకు బాలింత లకు ఏఎంసీ చెక్ అప్స్ గురించి వ్యాధి నిరోధక టీకాల గురించి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏ సి డి పి ఓ సమీరా మీర్జాన్ చౌటుప్పల్ సూపర్వైజర్ శోభారాణి మహిళా సాధికారత కేంద్రం నుండి జనరల్ స్పెషలిస్ట్ భార్గవి స్పెషలిస్ట్ ఫైనాన్స్ లిటరసీ మనిషా, అంగన్వాడీ టీచర్స్ గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

# 40 సంవత్సరాల చరిత్ర తర్వాత ఆర్యవైశ్యులకు సముచిత స్థానం

**మునగాల,మార్చి14 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో గల వాసవి భవన్‌లో మండల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వారి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి , శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతికి, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్‌రావుకి అభినం దనలతో పాటు హర్షం వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ...ఇది ఆర్యవైశ్య సమాజంలోని బీదవారికి ఎంతో ఉపయోగపడుతుందని కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం



పొందడం దీనికి విశేషంగా కృషి చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల పేదల పక్షాన నిరం తరం గొంతు వినిపించినామనీ, ఆర్యవైశ్యులకు సముచిత న్యాయం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణలో ఉన్న నిరుపేదలకు, ఆర్యవైశ్యులందరికి న్యాయం జరుగుతుందనీ... ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలబడడం హర్షణీయం అని మండల అర్యవైశ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాసరావు, కాపర్తి మణికంఠ కుమార్ ,వంగవేటి గురుమూర్తి, జిల్లా ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్,కందిబండ సత్యనారాయణ, అర్వపల్లి శంకర్,పెనుగొండ దుర్గాప్రసాద్, నల్లపాటి నాగేశ్వర రావు, వాసా శ్రీనివాసరావు, నల్లపాటి పురు షోత్తం, చిల్లంచర్ల శ్రీనివాసరావు, చక్క కిషోర్ ,దేవరశెట్టి శీను ,గన్నారపు వెంకన్న ,మద్ది మల్లికార్జున్ ,సతీష్ మండల అర్యవైశ్యులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి పాఠశాలలో గ్రాడ్యూయేషన్ డే




**ధర్మారం మార్చి 14 (నినాదం న్యూస్):** మండలంలోని రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు ఉదయం కిండర్ గార్టెన్ గ్రాడ్యూయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రవేటు పాఠశాలలకు దీటుగా ఈ పాఠశాలల్లోని నర్సరీ, ఎల్ కె జి,యుకేజీ విద్యార్థులకు విద్యాసంవత్సరం ముగింపు సందర్బంగా ఈ వేడుక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిని పి. ఛాయాదేవి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈ రచ్చపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు మరియు బోధనాభ్యసన ఆదర్శవంతంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రగతిని కనబరుస్తున్నారని కావున ప్రతీ ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. ఈ సందర్బంగా విద్యార్థులకు కిండర్ గార్టెన్ గ్రాడ్యూయేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనా చార్యులు, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, రామన్, మండల నోడల్ ఆఫీసర్ ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఎంపిటిసి రోజారాణి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరిస్తా ఎమ్మెల్యే




**ఖానాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసముంటున్న ప్రజలు త్రాగునీటి సమస్య చైర్మన్ గారికి తెలియజేయడంతో మున్సిపల్ చైర్మన్ ఎంఎల్ఏ వెడ్మా బొజ్జు పటేల్‌కి సమస్యను వివరించడంతో, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉన్న ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, ఇప్పుడు తాత్కాలికంగా వేసవి కాలంలో వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేపిస్తామన్నారు .అలాగే ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం గారు, వైస్ చైర్మన్ కావలి సంతోష్ గారు, కౌన్సిలర్స్, నాయకులు శంకర్, నాయిని సంతోష్ , పరిమి సురేష్ , షబ్బీర్ పాషా , పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,మైనార్టీ మండల ప్రసిడెంట్ సలీం ఖాన్, తోట సత్యం, అసిఫ్ అలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వాసవి క్లబ్, వర్తక సంఘం బాధ్యులు

**వైశ్య కార్పొరేషన్ ఇచ్చినందుకు రుణపడి ఉంటాం:**

**నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు**

**కొరట్ల గూడెం ఎంపీటీసీరేగూరి వాసవి..**

**పాలేరు మార్చి 14(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ ఆఫీసర్ కొరట్ల గూడెం ఎంపీటీసీ నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగూరి వాసవి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వాసవి మాత శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎంపీటీసీ దోసపాటి కల్పన కొరట్ల గూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి మాట్లాడుతూ, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వాసవి క్లబ్స్ వర్తక సంఘం తరపున సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కలిసామని వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఖమ్మం జిల్లా ప్రముఖులతో



కలిసేందుకు టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్తా ఆధ్వర్యంలో అనుమతి కోరగానే అపాయింట్మెంట్ ఇచ్చి సమయం కేటాయించి ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించడం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదం తనకు ఉంటుందని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని అన్నారు. పూర్తి భరోసా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్ వాసవి క్లబ్ వనిత భక్త రామదాసు అధ్యక్షురాలు వల్లబు పరిమళ రీజియన్ సెక్రెటరీ కొత్త కరుణ తదితరులు ఉన్నారు.

# ఉన్నత చదువులతోనే జీవితంలో ఉన్నత శిఖరాలకు...

**మంచిర్యాల ప్రతినిధి మార్చి14 (నినాదం న్యూస్):** విద్యార్థులు ఉన్నత చదువులతోనే తమ జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించగలరని కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ అన్నారు.కాసిపేట మోడల్ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించి తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని ఆయన అన్నారు.ముఖ్యంగా నేటి కాలంలో విద్యని నిర్లక్ష్యం చేయవద్దని,ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు,గురువులకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని.అంతేకాకుండా చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని సూచించారు.10వ తరగతి విద్యార్థి జీవితంలోనే తన తొలి మెట్టు అని,పరీక్షల సమయంలో కష్టం అనుకోకుండా ఇష్టపడి చదువుతేనే అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించగలుగుతారని అన్నారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులకు పరీక్షల కార్డులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను,ఉపాధ్యాయులను ఎంతో అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్



నాగ మల్లయ్య,ఉపాధ్యాయులు వనిత,నాయకులు కారుకూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేయాలి





**మంచిర్యాల ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):** పోలీస్ సిబ్బంది ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలని,చట్టం ముందు అందరు సమానమేనని,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు.మందమర్రి,కాసిపేట,బెల్లంపల్లి వన్ టౌన్,టూటౌన్,బెల్లంపల్లి రూరల్ సిఐ కార్యాలయం,తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ లతో పాటు,బెల్లంపల్లి ఏసిపి కార్యాలయం,బెల్లంపల్లి అర్మడ్ హెడ్ క్వార్టర్ లను గురువారం సిపి సందర్శించారు.ముందుగా ఆయా పోలీస్ స్టేషన్ ల పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ ల లోని రిసెప్షన్ సెంటర్ లను సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు నిర్వహిస్తున్న పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ ప్రాంతంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని,ఈ సమస్యలను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ద్వారా ఏ ఏ డాక్యుమెంట్స్ చెక్ చేసి ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆ భూములకు సంబంధించిన వారు ఎవరు అనేది గుర్తించి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై పూర్తి నిఘా,వారినీ,ఆఫెండర్స్ ను,రౌడీ షీటర్స్ లను,సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్న వారిని బైండోవర్ చేయాలని తెలిపారు.రాబోయే ఎన్నికలలో ప్రజలు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమకు నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ప్రాంతాలపై ఇప్పటి నుండే ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.అదేవిధంగా ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో తానే స్వయంగా పర్యటించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచిస్తామని అన్నారు.డ్రోన్ ఆపరేషన్ పెట్రి పాయింట్స్,నది పరివాహక ప్రాంతాల్లో నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,పిడిఎస్ బియ్యం,గంజాయి రవాణాలపై ప్రత్యేక నిఘా పెంచామని తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలకు అందరు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,ఏఆర్ ఏసిపి సురేంద్ర,సిఐ లు సయ్యద్ అప్జలొద్దీన్,దేవయ్య, శశిధర్ రెడ్డి,ఆర్ఐ సంపత్,ఎస్ఐ లు రాజశేఖర్,ప్రవీణ్ కుమార్,రమేష్, నరేష్,ఆర్ఎస్ఐ లు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ నిర్మాణానికి

# భూమి పూజ చేసిన ఎంఎల్ఏ

**ఖానాపూర్, మార్చ్ 14 (నినాదం న్యూస్):** పెంబి మండలంలోని పులగం ఫాంగ్రీ గ్రామంలో నూతన చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులగం ఫాంగ్రీ వ్యవసాయం చేసే ప్రజలు నీరు నిల్వలేకపోవడంతో ఇబ్బందులకు గురై వ్యవసాయం చేయలేకపోతున్నారని, వచ్చిన నీరు వచ్చినట్లు వెళ్లిపోవడంతో వ్యవసాయ భూములకు నీరు అందడం లేదని చెక్ డ్యామ్ నిర్మించడం వల్ల నీరు నిల్వ ఉండి వ్యవసాయ భూములకు నీరు అందుతుందని, వ్యవసాయ రైతులకు వాగులో నుంచి నడవడానికి సులువుగా ఉంటుందని నూతన చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమి పూజ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం గారు పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ గారు, ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు శేషాద్రి, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి దేవాలయ వార్షికోత్సవం



**అల్వాల్, మార్చి14 ( నినాదం న్యూస్):** మహాలక్ష్మి దేవాలయం టెంపుల్ అల్వాల్ శ్రీ మహాలక్ష్మి దేవాలయం అల్వాల్ నాలుగవ వార్షిక అమ్మోత్సవాలుభక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఏర్పాటు చేశారు. ఉదయమనే గణపతి పూజ పుణ్యాహవాచనము లక్ష్మీ గణపతి హవనము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్య ప్రకాశ్ రెడ్డి, సుధాకర్, సుబ్రహ్మణ్యం, అర్జున్ రావు, మనోజ్, మాధూర్ రమేష్ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అక్రమ మద్యం రావాణా చేస్తూ పట్టుబడిన వాహనాల వేలం!

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో గుడుంబా,అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాల వేలం శుక్రవారం రోజున,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతికిరణ్ సమక్షం లో వేలం పాట ఉంటుందని తెలిపారు.ఆసక్తి కలిగిన వారు వివరాల కోసం ఆసిఫాబాద్ ఎక్సైజ్ కార్యాలయం లో సంప్రదించాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.దీపక్ తెలిపారు.పూర్తి వివరాల కోసం ఆసిఫాబాద్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం సంప్రదించి,వేలం పాట లో పాల్గొనాలని తెలిపారు

## 23 వరకు పోషణ పక్షోత్సవాలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):** ఈ నెల 9నుండి 23వరకు అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షోత్సవాలు నిర్విరామంగా కొనసాగుతాయని సూపర్ వైజర్ ఎల్ జ్యోతి తెలిపారు.గురువారం 6వ పోషణ పక్షంలో బాగంగా బెల్లంపల్లి మండలంలోని స్టేషన్ ఏరియా అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు తల్లులకు,పిల్లలకు పోషక పదార్థాలు విలువలు,వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. 3నుండి6సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా గర్భిణీ స్త్రీ తన 9నెలల గర్భస్థ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం చిరుధాన్యాల వాడకం వాటి పోషకాహారం గురించి తల్లులకు వివరించి,తల్లులు,పిల్లలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంగీత,ఆయా లక్ష్మి,తల్లులు,పిల్లలు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

## 23వరకు పోషణ పక్షోత్సవాలు కొనసాగుతాయి



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):** ఈ నెల 23వరకు పోషణ పక్షోత్సవాలు ప్రతిరోజు స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో కొనసాగుతాయని సూపర్ వైజర్ పి ప్రభావతి తెలిపారు.గురువారం 6వ పోషణ పక్షంలో బాగంగా బెల్లంపల్లి పట్టణంలోని గ్రౌండ్ బస్తీలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు తల్లులకు,పిల్లలకు పోషక పదార్థాలు విలువలు,వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. 3నుండి6సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా గర్భిణీ స్త్రీ తన 9నెలల గర్భస్థ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం చిరుధాన్యాల వాడకం వాటి పోషకాహారం గురించి తల్లులకు వివరించి,తల్లులు,పిల్లలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనురాధ,ఆయా ప్రవంతి,తల్లులు,పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## గృహ సముదాయాల మధ్య షెడ్లు వద్దు

**అల్వాల్, మార్చి 14 (నినాదం న్యూస్):** చంద్రపురం కాలనీలో కాలనీవాసులకు విరుద్ధంగా గృహవాసాల మధ్య నిర్మిస్తున్న వాణిజ్యపరమైన కార్ మెకానిక్ షెడ్ కు అనుమతి ఇవ్వద్దని, దానిని పూర్తిగా తొలగించాలని చంద్రపురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి కాలనీ సంక్షేమ సంఘం కు విరుద్ధంగా నిర్మిస్తున్న వాణిజ్యపరమైన షెడ్లు తొలగించాలని వినతిపత్రం అందజేసారు.

# ప్రభుత్వ అధికారులు అంకితభావంతో పనిచేయాలి

## -ఎమ్మెల్యే రేవూరి



**పరకాల మార్చి 14 (నినాదం న్యూస్):** పరకాల నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని నిర్లక్ష్యం వహించవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీ ఓ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడిని నివారణకు చేపట్టాల్సిన చర్యలు ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. గ్రామాల వారిగా అభివృద్ధి పనులు జరిగిన తీరు గ్రామంలో పెండింగ్లో ఉన్న పనుల వివరాలను ప్రజా సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరము ఎమ్మెల్యే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని నిర్లక్ష్యం వహించవద్దని వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే అందుకు అవసరమైన నిధులు ఇప్పటికే 2కోట్ల 14లక్షల 80వేల రూపాయలు మంజూరి తీసుకురావడం అట్టి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. తాను బలంగా నమ్మేది అధికారులను మాత్రమే నని ఎగ్జిక్యూటివ్ మరియు లెజిస్లేటివ్ వ్యవస్థ సక్రమంగా పని చేసినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజు గ్రామాల్లో ఉండి ప్రజల ఇబ్బందులు తెలుసుకొని పరిష్కారం దిశగా ప్రయత్నించాలని నిర్లక్ష్యం చేస్తే తాను ఉపేక్షించేది లేదని అవసరమైతే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఉన్నత అధికారులు మరియు పలు మనరాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





## -కలెక్టర్ భవేష్ మిశ్రా ఇన్విజిలేటర్లు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లతో సమీక్షా సమావేశం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 14 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు నిర్బహణపై ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల18 వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలలో 11 మండలాలకు చెందిన 3,547 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. పరీక్షలు ఉదయం. 9:30 నుండి మద్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్డులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రానలకు అనుమతిస్తారని, చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధించిన అధికారులు ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. 20 పరీక్షా కేంద్రాలకు గాను 20 మంది చీఫ్ సూప రింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని అలాగే 200 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలలో విధులు నిర్వహించనున్నారని చెప్పారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వర తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో కాకుండా క్లోజ్డ్ వాహనాలలో భద్రత నడుమ తరలించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందికి సైతం సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్ తీసుకెళ్లడానికి అనుమతి లేనందున నిశిత పరిశీలన తదుపరి మాత్రమే ఇన్విజిలేటర్ లను, విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనింతించాలని చెప్పారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ఫోన్లను అనుమతించడం వల్ల ఫోటో తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ముందస్తు ఏర్పాట్లు పరిశీలన తర్వాత ఇన్విజిలేటర్ ధ్రువీకరణ పత్రం అందజేయాలని తెలిపారు. బెంచీలు,ఫ్యాన్లు,లైట్లు అందుబాటులో ఉంచాలని ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఏదైనా సమస్య ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని చిన్న, పెద్ద సమస్య అయినా సంబంధిత గ్రూపులో పోస్ట్ చేయాలని ప్రతి పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదనపు బస్సులు ఏర్పాటుచేసి పరీక్షలు రాసే విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంచాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షల ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్షలు నిర్వహణలో ఇన్విజిలేటర్లు సీ.ఎస్ లయొక్క పాత్ర అత్యంత ముఖ్యమైనదని సి.ఎస్ లు మినిట్ టూ మినిట్స్ లాక్ బుక్కు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఎంఈఓ లు ఏ.ఎం.ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలను కాపాడాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**నూతనకల్ మార్చ్ 14 నినాదం న్యూస్:**
వరి పొట్ట దశలో నీరు లేకపోవడం వలన పంట పూర్తిగా నష్టపోయిందని బీటలు వారిన భూములను చూసి రైతులు కంటతడి పెడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు . గురువారం నూతనకల్ మండల కేంద్రంలోని బిక్కుమల్ల గ్రామం ఎండిపోయిన పంట పొలాలను తుంగతుర్తి నియోజకవర్గపార్టీ నాయకత్వం తో కలిసి పరిశీలించినారు 23 మండలాలలో ప్రతి మండలం బావులు, బోర్లు, చెరువులోని నీరు తగ్గిపోయి పొట్ట దశలో వందలాది ఎకరాలుభూములు ఎండిపోయి " రైతులు తీవ్రంగా నష్టపోయా అన్నారు రైతులను ప్రభుత్వం వెంటనే మండలాల వారీగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరానికి ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ యాదగిరి రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మోరగుండ్ల లక్ష్మయ్య, నూతనకల్, తుంగతుర్తి, తిరుమలగిరి మండల కార్యదర్శులు తొట్ల ప్రభాకర్ , పున్నయ్య , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**జమ్మికుంట మార్చి 14(నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గురువారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ ,బలహీన వర్గాలను గుర్తించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క, దుద్దిళ్ళ శ్రీదర్ బాబు,పొన్నం ప్రభాకర్ లకు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కసబోజుల వెంకన్న పాల్గొన్నారు.

# కార్పొరేషన్లతో సామాజిక న్యాయం

## -జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోలుగూరి సదయ్య

**జమ్మికుంట మార్చి 14(నినాదం న్యూస్):**



సీఎం రేవంత్ రెడ్డి వారి మంత్రి మండలి సర్కార్ కార్పొరేషన్ల ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్రములో సామాజిక న్యాయానికి శ్రీకారం చుట్టిందని జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోలుగూరి సదయ్య పేర్కొన్నారు. కార్పొరేషన్లతో కులాల వారీగా న్యాయం చేకూరుతుందన్నారు. వెనకబడిన వర్గాలకు పెద్దపీట వేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చి మర్చిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రస్తుత ప్రభుత్వం చెప్పిన, చెప్పని హామీలను సైతం అమలు చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుస్తామన్నారు.

# ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనది

● అడిషనల్ కలెక్టర్ రాంబాబు




**జగిత్యాల, మార్చి 14(నినాదం న్యూస్ ):** రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన సెక్టోరల్ అధికారులకి శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ రాంబాబు మాట్లాడుతూ అన్ని అంశాలలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సెక్టోరల్ అధికారులు ఈవీఎంలు వివిధ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దివాకర మాట్లాడుతూ వల్నారేబిలిటీ మ్యాపింగ్, సెక్టార్ మ్యాపింగ్ కనీస వసతులను గురించి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను అందించాలని పేర్కొన్నారు. జగిత్యాల అసెంబ్లీ కాన్స్టెన్సీ రిటర్నింగ్ అధికారి పులి మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటుగా అందరి అధికారులతో కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా పోలింగ్ స్టేషన్లకు అవసరమైన వసతులు, రాబోయే ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వనరులను గురించిన పూర్తి నివేదికను అందించాలని పేర్కొన్నారు. కోరుట్ల రిటర్నింగ్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి చిన్న అంశం కూడా వదిలిపెట్టకుండా ఎన్నికల ప్రవర్తన నియమాల్ని అనుసరించి అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. తదనంతరం రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూ సెక్టోరల్ ఆఫీసర్స్ రిటర్నింగ్ అధికారులకు క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రక్రియకు అందరికి కూడా ఒక రిప్లిక లాంటి వారు కాబట్టి నియామకం కాబడినప్పటినుండి ఎన్నికల ప్రక్రియ ముగిసి కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంత వరకు ఉంటుంది అని, జోనల్ మెజిస్ట్రేరియల్ పవర్ కలిగిన అధికారిగా అన్ని రకాల అంశాలలో పూర్ణమైన విజ్ఞానాన్ని కలిగి ఉండాలని పోలింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహించారో అదే విధంగా పార్లమెంట్ ఎన్నికలలో కూడా పూర్ణమైన పరిజ్ఞానంతో విధులు నిర్వర్తించాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇలాంటి మిస్టేక్ లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రిటర్నింగ్ అధికారులకు అందించే వివిధ రకాల డాక్యుమెంట్స్ సరైన సమయంలో అందించాలని శిక్షణను అందించారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా శ్రీనివాస్ మెట్పల్లి ఆర్డీవో వ్యవహరించారు.

# కార్పొరేషన్ ఏర్పాటుతో ఆర్థికంగా బలోపేతం కానున్న ఆర్యవైశ్యులు

● కంకణాల అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఆర్యవైశ్య నాయకులు



**కరీంనగర్, మార్చి 14(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్యవైశ్య నాయకులు కంకణాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నేడు నగరంలోని ఇందిరా చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, .రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కంకణాల అనిల్ కుమార్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు కరీంనగర్ పట్టణంలో ఆర్యవైశ్యుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మరి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయడం జరిగిందని, ఈ కార్పొరేషన్ ఏర్పాటుతో ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం తద్వారా పేద ఆర్యవైశ్యుల జీవితాలు బాగుపడడానికి సమాజంలో పేదరికంతో వెనుకబడిన ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించడానికి పేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్న చదువుల కోసం విద్యా వ్యాపార రంగాలలో రాణించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపడం పట్ల ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆర్యవైశ్యులందరూ కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముక్క భాస్కర్ తాటిపల్లి వేణుగోపాల్ భూపతి శ్రీనివాస్ గుండ ప్రభాకర్ గజ్జల వెంకటేష్ కే శెట్టి ఆదర్శ్ కుమార్ కార్తీక్ రాచర్ల పద్మ బొల్లం సంతోష్ ఎలిమిళ్ళ సతీష్ తదితర ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకే..

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**జగిత్యాల, మార్చి 14(నినాదం న్యూస్):** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టైలరింగ్ లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంపత్ రావు, సి.పి.ఓ.పూర్ణ చందర్ , మైనింగ్ అధికారి రాథోడ్ విజయ్ కుమార్, మెప్మ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**జమ్మికుంట, మార్చి14 ( నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర భద్రాద్రి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క హుండీలను దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో తేది 20మార్చి 2024 బుధవారం రోజున ఉదయం 9 గంటలకు హుండీల ఆదాయం ను లెక్కించనున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి సుధాకర్ ప్రకటన లో తెలిపారు.. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనే భక్తులు డ్రెస్ కోడ్ లో రావాలని పిలుపునిచ్చారు..

## విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ కూడా అవసరం

● ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఎంపిటిసి మమత మోహన్



**జమ్మికుంట మార్చి 14(నినాదం న్యూస్):** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యతోపాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని కోరపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని తమపై తమ తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని కలను సాకారం చేసేందుకు క్రమశిక్షణతో చదువు కొని మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఎంపీటీసీ మమతా మోహన్ అన్నారు. జమ్మికుంట మండలం కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... విద్యార్థి దశ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో కీలకమైనదని ఆ సమయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూపించిన సన్మార్గంలో నడుచుకున్న విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. కష్టపడి చదువుకున్న విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. 10/10 జి.పి.ఎ సాధించి కోరపల్లి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల దాత నారాయణశర్మ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చైతన్య, దేవదాస్, ప్రకాష్, సురేష్, నరహరి, శ్రీనివాస్, ప్రేమలత, రజిత, శ్రీధర్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ మాసంలో రుచికరమైన హలీం ...

**కోదాడ,మార్చి 14 (నినాదం న్యూస్):** రంజాన్ పండుగ సందర్భంగా జోరుగా హలీం స్టాల్స్ ను అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గురువారం పట్టణంలోని స్వాగత్ టీ స్టాల్ సమీపంలో, జీవి మాల్ ప్రక్కన, బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన హలీం స్టాల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. రంజాన్ మాసంలో పట్టణ ప్రజలకు రుచికరమైన అందించడమే ధ్యేయంగా ఈ స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. చికెన్ ప్లేట్ రూ 100, మటన్ 140 రూపాయలతో అందిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా డోర్ డెలివరీ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, మహమూద్, ఉస్మాన్, సీతారామరాజు గోపి ,ఆరిఫ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ ఆనందోత్సవ్




**కరీంనగర్, మార్చి 14(నినాదం న్యూస్ ):** ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు పలు వినోదభరి తమైన కార్యక్రమాలను నిర్వహించి వారిలో ఒత్తిడిని తక్కువ చేయాలని బండి సంజయ్ కుమార్ , పార్లమెంట్ సభ్యుల్, కరీంనగర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల మైదానంలో వేడుకగా ఆనందోత్సవ్ నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోతంగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాతకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సడలని ఆత్మవిశ్వాసంతో ముందుకు కొనసాగి ఘన విజయాల వైపు పయనించి సమాజానికి తగిన గుర్తింపు తేవాలని చెప్పారు. నేడు చాలా మంది విద్యార్థులు ప్రణాళిక లేకపోవడం వలన మరియు ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయి విజయాలని సాధించలేకపోతున్నారని గుర్తు చేశారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలను చక్కగా ఎప్పటికప్పుడు సాధన చేసి విశ్లేషించి చాలా గొప్పగా విజయాలను నమోదు చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరు గురువులు భోదించిన విషయాలను సాధన చేసి వాటిలో పట్టు సాధించి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. భారతదేశ విద్యారంగం ఒక్క ప్రతిష్ఠను గౌరవ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్రమోడి గారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను మరియు విద్యాభివృద్ధి ప్రణాళికలను నిపుణుల సహకారంతో జయప్రధంగా అమలు చేస్తు ఎన్నో ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తున్నారని చెప్పారు. నేడు చాలా మంది విద్యార్థులు నిర్లక్ష్య వైకరితో విద్యను కొనసాగించడం చాలా విచారకరమని తెలిపారు. ప్రతి ఒక్కరు సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా వ్యవహరించి అగ్రగామిగా ఉండాలని చెప్పారు. కరీంనగర్ జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలబెడుతున్న నరేందర్ రెడ్డికి ప్రత్యేకమైన అభినందన తెలియజేస్తు భవిష్యత్లో మరిన్ని శాఖలను ప్రారంభించి విద్యారంగ అభివృద్ధికై కృషి చేస్తు ఇతరులకు ఆదర్శప్రాయులుగా ఉంటారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ ఎస్ఓటి పోలీసుల విస్తృత దాడులు





















*పెద్ద ఎత్తున గంజాయి చాకొలేట్స్, నిషేధిత సిగరెట్స్ పట్టివేత*

**కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):** సైబరాబాద్ ఎస్ఓటి పోలీసుల విస్తృత దాడులలో పలు ప్రాంతాలలో నిషేధిత సిగరెట్స్ గంజాయి చాక్లెట్స్ పట్టుకున్నట్లు ఎస్ ఓటి పోలీసులు తెలిపారు. గురువారం జరిగిన దాడులలో మూడు ప్రాంతాలలో దాడులు చేపట్టగా పలువురుని అదుపులోకి తీసుకొని గంజాయి చాక్లెట్స్ నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

**రామ్ రెడ్డి నగర్ లో గంజాయి చాక్లెట్స్ పట్టివేత.**
ఎస్ ఓ టి బాలానగర్ టీమ్ పోలీసులు జీడిమెట్లలో రాంరెడ్డి నగర్ లో బీహార్ కు చెందిన శిబుకుమార్ అనే యువకుడు కిరాణా షాపు నిర్వహిస్తూ గంజాయి చాకొలేట్స్ అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ ఓ టి బాలానగర్ టీమ్ కిరాణా దుకాణం పై దాడి చేసి రు. 11,500/- విలువల 150 గంజాయి చాకొలేట్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వీటిని ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వలస కూలీలకు అమ్ముతున్నట్టు తెలుస్తుంది.

**మొదటి కేసు నిందితుని వివరాల ప్రకారం**
1). బీహార్ రాష్ట్రానికి చెందిన చంపుతా బల్పర్ బేగ్ సరాయి ప్రాంతానికి చెందిన శివ కమార్ సన్ ఆఫ్ ఫ్ రామ్ బ్రిష్ మాతూర్ (19) జీడిమెట్ల పారిశ్రామిక వాడల ప్రాంతంలోని రామ్ రెడ్డి నగర్ లో కిరాణా షాపు నిర్వహిస్తుంటాడు.

**రెండవ కేసు**
ఎస్ ఓ టి మాదాపూర్ టీమ్ బీహార్ కు చెందిన సీతారాం సింగ్ అనే
60 సంవత్సరాల వృద్ధుడు పఠాన్ చెరువు వేంకటేశ్వరా కాలనీ లో కిరాణా షాప్ నిర్వహిస్తూ, రామచంద్రాపురం లోని బాలాజీనగర్ ప్రాంతం లోని లేబర్ అడ్డాలలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వలస కూలీలకు గంజాయి చాకొలేట్స్ ఆమ్ముతున్నట్లు తెలుసుకుని సీతారాం సింగ్ ను పట్టుకున్నారు. అతని చేతి సంచి లోని 1960 గంజాయి చాకొలేట్స్ తో కూడిన 49 పాకెట్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ రు. 30,000/- ఉంటుంది. కేసును ఆర్సిపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**నిందితుని వివరాలు.**
బీహార్ రాష్ట్రానికి చెందిన లాజర్ రామ్గడ్ తానా కిమూర్ జిల్లాకు చెందిన సీతారాం సింగ్ %o%/0 బస్గిత్ సింగ్ (60) పటాన్చెరువు వెంకటేశ్వర్ నగర్ కాలనీలో కిరాణా షాప్ నిర్వహిస్తుంటాడు.

**మూడవ కేసు**
ఎస్ ఓ టి బాలానగర్ టీమ్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపెట్ లోని శేకర్ పాన్ షాప్ %ఒ% కింగ్స్ పాన్ షాప్ లపై దాడి చేసి రు. 16.000/- విలువగల 114 పాకెట్స్ నిషేధిత సిగరెట్స్ పట్టు కోవడం జరిగింది. కేసును బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**నిందితుల వివరాలు...**
1) సి చంద్రశేఖర్ తండ్రి నర్సింలు (34) కూకట్పల్లి బిజెపి కార్యాలయం వద్ద పాన్ షాప్ నిర్వహిస్తుంటాడు. 2) కే బాలరాజ్ తండ్రి శంకర్ (23) నడిగడ్డ తండా మియాపూర్ లో పాన్ షాప్ నిర్వహిస్తుంటాడు. వివరాల ప్రకారం కేసులు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్వోటీ పోలీసులు వివరించారు.

# ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**● బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ**



**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 14(నినాదం న్యూస్) :** నాగర్ కర్నూల్ బహిరంగ సభకు రానున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు సంద వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేయనున్న పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కోసమై మార్చి 16వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీముఖ్యఅతిథిగా పాల్గొననున్న విజయ సంకల్ప సభ కు వనపర్తి మండలంలోని బూతు కమిటీ, మండల, జిల్లా స్థాయి నాయకులు బిజెపి సానుభూతిపరులు వివిధ వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా హాజరై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి సీనియర్ నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా మొదటి జాబితాలోని చోటు సంపాదించుకున్న భరత్ ప్రసాద్ గెలుపు కోసమై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాగర్ కర్నూల్ సభకు రావడం జరుగుతుందని వనపర్తి నియోజకవర్గ నుండి అదేవిధంగా వనపర్తి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి నాగర్ కర్నూల్ పార్లమెంటులో బిజెపి తప్ప ఏ పార్టీ గెలుపు దరిదాపులలేదని తెలియజేయాల్సిన అవసరం ఉందని దానికి మండలంలోని అన్ని స్థాయిల నాయకులు కృషిచేసి పెద్ద సంఖ్యలోసభకుహాజరయ్యేలాప్రణాళికరూపొందించుకోవాలని పేర్కొన్నారు, ఈ సమావేశంలో కదుకుంట్ల గ్రామానికి చెందిన గోపులాపురం వెంకటేష్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది వెంకటేష్ యాదవ్ కు జిల్లా అధ్యక్షులు డి నారాయణ సీనియర్ నాయకుడు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి బిజెపి కండువా వేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ నాయకులు బాలరాజు పోతు శ్రీనివాసులు శ్రీనివాసులు గౌడ్ సుదర్శన్ రాజేష్ రాజేందర్ మల్లేష్ బాలరాజు రాము అంజి బీసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేస్తాం

● రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్)**
గత ప్రభుత్వం వల్ల ప్రజలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, నియోజకవర్గంలో అసంపూర్తిగా పెండింగ్లో ఉన్న పనులను త్వరగతిన పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కట్టుకున్న ప్రగతి భవన్ ఇనప కంచలతో ఏర్పరచుకున్న ప్రహరీ గోడను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుల్డోజర్స్ తో కూల్చివేసి ప్రజాభవన్ గా నామకరణం చేసామన్నారు. గత పాలకుల వల్ల దశాబ్ద కాలం ప్రజలు ఎన్నో అవంతరాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీల స్కీములను ఇంప్లిమెంటేషన్ చేయడానికి సానుకూలంగా ముందుకెళు_న్నామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కలలుగన్న బంగారు తెలంగాణ సిద్ధించకపోయిన ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. రానున్న కాలంలో వ్యవసాయదారులకు నీటి ఎద్దడి లేకుండా స్టోరేజ్ కి సంబంధించి బ్రాంచ్ కెనాల్ ను, ఆయకట్టు ద్వారా వ్యవసాయ పొలాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికల రూపొందించమన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణాలు చేయాలని, హౌసింగ్ బోర్డ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దశాబ్ద కాలంగా వేచి చూస్తున్నా గద్వాల మాచర్ల రైల్వే లైన్ క్లియర్ అయిందని గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి చేసేందుకు పలువురు సహకరించినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో రోడ్ల సుందరికరణ పనులు, టౌన్ హాలు, మెడికల్ కళాశాల భవనాలు, ఇంజనీరింగ్ కళాశాల భవనాలు, వనపర్తి –పెబ్బేరు రహదారి వంటి పలు రకాల పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటి అన్నిటినీ పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో వచ్చిన నిధులను వెనక్కి వెళ్లినట్లు తెలిసిందని, వాటిని మళ్లీ తీసుకొచ్చి వనపర్తి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణలో ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆలయాలను మసీదులను తొలగించడం జరిగిందని అట్టివాటికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా రోడ్డు విస్తరణ కార్యక్రమం పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లాలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మెడికల్ కాలేజ్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని వాటికి కావలసిన నిధులను తీసుకువచ్చి పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. వనపర్తి జిల్లాకు కొత్తగా ఐటి పరిశ్రమల శాఖను తీసుకువచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో రైతులకు నీటి ఎద్దడి లేకుండా ఘనపురం చెరువు బుద్ధారం చెరువులను పునరుద్ధరించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం సాగునీరు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పలు అభివృద్ధి పనులు చేపట్టి సుందరీకరిస్తామని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులతో ముందుకు వెళ్తామని చెప్పారు నియోజకవర్గ ఎమ్మెల్యే సహకారంతో వనపర్తి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ బి కృష్ణ నందిమల్ల యాదగిరి బాబా కమార్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని వడ్డీ వ్యాపారులపై ఫిర్యాదులు వస్తే కఠినచర్యలు

● డీఎస్పీ.కే రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, మార్చి 14(నినాదం న్యూస్):** లైసెన్స్ లేకుండా, అధిక వడ్డీపై అప్పిచ్చే వారి గురించి ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు అన్నారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కొంతమంది ఇళ్లు, భూములు తాకట్టు పెట్టుకుని, పవర్ అఫ్ పట్టా, జిపిఎ(జనరల్ పవర్ అఫ్ అటార్నీ) చేయించుకుని అమ్మేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇలాంటివి 3, 4 సంఘటనలు తన దృష్టికి వచ్చాయన్నారు. తెల్ల కాగితాలపై రాయించుకునిఅధిక వడ్డీకి అప్పులు ఇస్తున్నారని ఆయన అన్నారు. ఆస్తులు, భూతనఖా, తాకట్టు, జిపిఎలు అప్పులకు చేయవద్దని లైసెన్స్ ఉన్న వారితోనే చట్ట ప్రకారం 5శాతం వడ్డీపై అప్పు తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనాలపై సిఐ, ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్ బృందంగా ఏర్పడి దొంగలను పట్టుకోవడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్లో రికార్డులు, నేరాల అదుపు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట రూరల్ సిఐ కె. వీరబాబు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్, రూరల్ ఎస్ఐ కె.నరేష్ లున్నారు.

# వచ్చిందే టైం... చేసిందే డ్యూటీ...

● మండల అధికారే సమయపాలన పాటించట్లేదంటూ గుసగుసలు..



**కోదాడ,మార్చి 14 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. వచ్చిందే టైం..చేసిందే డ్యూటీ అన్న చందంగా తయారైంది. మధ్యాహ్నం సమయంలో కార్యాలయంలో ఎవరూ కూడా ఉండటం లేదని, కార్యాలయం మండల అధికారి సైతం సమయపాలన పాటించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల తర్వాత తిరిగి విధులకు హాజరయ్యారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకానికి సంబంధించి మండలం నుండి పథకానికి ఎంపిక కాని అభ్యర్థులు మరల దరఖాస్తు చేసుకునేందుకు కార్యాలయానికి పోటెత్తుతున్నారు. ఈ క్రమంలో వారికి సేవలు అందించాల్సిన అధికారులు ఇలా సమయపాలన పాటించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో, కార్యాలయం అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. జిల్లా పంచాయతీ అధికారి, సురేష్.. అధికారులు సమయానికి విధులకు హాజరు కావాలి.ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించే తేదీల్లో సమయానికి ముందే విధులకు హాజరు కావాలి.దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి.సమయపాలన పాటించని అధికారులపై చర్యలు కఠినంగా ఉంటాయి.వచ్చే వారంలో అనంతగిరి మండలంలో పర్యటించి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తాను.మా దృష్టికి తీసుకువస్తే సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటాము.






# జూన్ 10 నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్లకు ఆదేశం

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి

**నల్గొండ బ్యూరో, మార్చి 14(నినాదం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అత్యవసర పనులను చేపట్టి జూన్ 10 నాటికి పనులు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పాఠశాలల్లో అత్యవసర పనులు, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం వంటి అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులతో హైదరాబాద్ నుండి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గుర్తించిన అత్యవసర పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తరగతి గదుల్లో చిన్న చిన్న మరమ్మతులు, విద్యుత్తు పనులు, వాల్ టైల్స్, బాలికల టాయిలెట్లు, మంచినీటి కుళాయిలు, ఫ్లోరింగ్ టైల్స్, తలుపులు, కిటికీలు వంటివి చేపట్టి జూన్ 10 లోపు వీటన్నిటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటన్నింటిని గ్రామ , మండల, జిల్లా మహిళా సమాఖ్యల ద్వారా చేయించాలని తెలిపారు. తక్షణమే పనులను గుర్తించి , ప్రతి మండలానికి ఒక ఇంజనీరింగ్ ఏజెన్సీ గుర్తించాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర పనుల నిమిత్తం ముందుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని, పనులను గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాలకు పనులు అప్పగించాలని, వెంటనే పనులకు పరిపాలన అనుమతులు ఇవ్వాలని, సూక్ష్మస్థాయిలో ప్రణాళిక రూపొందించాలని, పట్టణ స్థాయిలో పట్టణ మురికివాడల ఫెడరేషన్లకు పనులు ఇవ్వాలని, పనులు నాణ్యతగా ఉండాలని తెలిపారు.పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకె నిర్ణయించిందని, అందువల్ల స్వయం సహాయక సంఘాలలో మహిళా టైలర్ లను గుర్తించాలని వారి సామర్థ్యం ఆధారంగా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ లుకుట్టే బాధ్యతను అప్పగించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఇంజనీరింగ్ అధికారులు సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. తక్షణమే మండలాల వారిగా పనులను గుర్తించి ఆయా ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించాలని, స్వయం సహాయక మహిళా సంఘాలు పనులు నిర్వహించే విధంగా ఇంజనీరింగ్ శాఖలు చూడాలన్నారు. అందరు సంక్షేమ శాఖల అధికారులు స్వయం సహాయక మహిళా సంఘాలలోని మహిళా ట్రైలర్ జాబితాను రూపొందించి తక్షణమే అందించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఆర్ఓ డి .రాజ్యలక్ష్మి ,డిఆర్డిఓ నాగిరెడ్డి, డిఇఓ బిక్షపతి , జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ,సంక్షేమ శాఖల అధికారులు హాజరయ్యారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**కోదాడ,మార్చి 14 (నినాదం న్యూస్):** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై నవీన్ తెలిపిన వివరాల ప్రకారం... అనంతగిరి మండలం గొండ్రియల గ్రామ శివారులోని పాలేరు వాగులో ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు వెళ్లగా తమ్మర గ్రామానికి చెందిన ట్రాక్టర్లో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండడంతో పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లుగా తెలిపారు ఈ మేరకు ట్రాక్టర్ డ్రైవర్ వెన్నబోయిన వినయ్ పై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.